క్లుప్తంగా

అంబులెన్స్ ప్రారంభం



అంబులెన్స్ ప్రారంభిస్తున్న కంది శ్రీనివాసరెడ్డి

కైలాస్‌నగర్: అంబేడ్కర్ మెమోరియల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు భీమ్‌రావు వాఘ్మరే ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబులెన్స్ వాహనాన్ని కాంగ్రెస్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి ఆదివారం అంబేడ్కర్ చౌక్‌లో రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ప్రజలకు సేవ చేయాలనే ఆలోచన కలగడం మంచిదని భీమ్‌రావును అభినందించారు. భవిష్యత్ మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గిమ్మ సంతోష్, రత్నజాడే ప్రజ్ఞ కుమార్, నక్క రాందాస్, మోతె భారిక్‌రావు పాల్గొన్నారు.

పాఠశాలకు విరాళం



బహుమతులు అందజేస్తున్న మౌనిష్ రెడ్డి

ఆదిలాబాద్‌టౌన్: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదిలాబాద్ పట్టణంలోని రణదీవెనగర్ పాఠశాలకు ఆదివారం సామాజిక కార్యకర్త ముదుపు మౌనిష్ రెడ్డి రెండు బీరువాలను విరాళంగా అందజేశారు. పాఠశాలకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు తనవంతుగా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భూపతి రెడ్డి, ఉపాధ్యాయులు లక్ష్మణ్, శ్రీహరిబాబు, మంజుల, జయసుధ, యూసుఫ్ పాల్గొన్నారు.

మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

నార్నూర్: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారాన్ని ప్రకటించిన సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈసందర్భంగా దళితరత్న అవార్డు గ్రహీత నర్సింగ్ మోరే మాట్లాడుతూ.. సమాజంలోని గుండె జబ్బు పిల్లల ఉద్యమం, రాజ్యాంగ పరిరక్షణ లాంటి అనేక ప్రజా అనేక సమస్యలపై చేసిన ఉద్యమాన్ని గుర్తించి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారం ప్రకటించడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు జిల్లేపల్లి నవీన్, బాలాజీ కాంబ్లే, కోర్రెల మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీలు ప్రారంభం

తాంసి: సీపీఐ ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని గోట్కూరి గ్రామంలో వాలీబాల్ పోటీలు ప్రారంభించారు. మండల కార్యదర్శి చిల్క దేవిదాస్ క్రీడాకారులను పరిచయం చేసుకొని వాలీబాల్ పోటీలు ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను ప్రోత్సాహించేందుకు పోటీలు నిర్వహిస్తున్నట్లు దేవిదాస్ తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు నజిమ్, షరీఫ్, సురేశ్, బత్తుల అడేల్లు, లింగన్న, దత్తు, కిరణ్ పాల్గొన్నారు.

నిరంతరాయ విద్యుత్ సరఫరాకు కృషి

నేరడిగొండ: జిల్లాలో నిరంతరాయ విద్యుత్ సరఫరాకు కృషి చేస్తామని విద్యుత్ శాఖ సీఈ చవాన్ జైవంత్ రావు అన్నారు. మండలంలోని కుప్టి ఘాట్ వద్ద విద్యుత్ స్తంభం వద్ద ఇన్సులేటర్ చెడిపోవడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఆదివారం విద్యుత్ సిబ్బంది గుట్టపైకి వెళ్లేందుకు నిచ్చెన, తాళ్ల సహాయంతో గుట్ట ఎక్కి మరమ్మతులు చేయించి విద్యుత్ సరఫరా చేశారు. త్వరలోనే విద్యుత్ టవర్‌ను ఏర్పాటు చేయిస్తామన్నారు. డీఈఈ హరికృష్ణ, ఏడీ లక్ష్మణ్, ఎంఆర్టీ డీఈఈ ప్రభాకర్, ఏఈలు నాగేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక

బోథ్: మండల కేంద్రంలో మోచి సంఘం కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఓటార్కర్ రాజేశఖర్, ఉపాధ్యక్షుడిగా రాచర్ల శేఖర్, ప్రధాన కార్యదర్శిగా కొండ్లెపు రమేశ్, కోశాధికారిగా కొండ్లెపు రాకేశ్, సలహాదారులుగా ఓటార్కర్ సాయి రోహిత్, సభ్యులుగా పోసాని, రవి కిశోర్, విజయలక్ష్మి, రవి, సింధి, సాయిలు, రాజు, సాయికుమార్, పెద్ద రాజన్న, సంగీతలను ఎన్నుకున్నారు. సంఘం అభివృద్ధికి పాటుపడతానని కార్యవర్గ సభ్యులు పేర్కొన్నారు.



నేరడిగొండ: తహసీల్దార్ కార్యాలయంలో..



ఆదిలాబాద్: జెండా వందనం చేస్తున్న ఎంపీ



సిరికొండ: జెండా ఆవిష్కరిస్తున్న అధికారులు



తాంసి: జెండా ఎగురవేస్తున్న ఎంపీడీవో

రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

జిల్లా వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో జాతీయ జెండాను ఎగురవేశారు. బోథ్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ జాతీయ జెండా ఆవిష్కరించారు. చిన్నారుల వేషధారణ, సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. – సాక్షి, నెట్‌వర్క్



నార్నూర్: జాతీయ గీతం ఆలపిస్తున్న విద్యార్థులు



తలమడుగు: ఎంపీడీవో కార్యాలయంలో..



బేల: ఎంపీడీవో కార్యాలయం వద్ద..



బజార్‌హత్నూర్: జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్



బోథ్: జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే



గుడిహత్నూర్: జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ కవితారెడ్డి



బోథ్: చిన్నారుల వేషధారణ

ఖందేవ్ ఆలయంలో పూజలు



పూజలు చేస్తున్న రాథోడ్ జనార్దన్

నార్నూర్: మండల కేంద్రంలోని తొడసం వంశీయుల ఆరాధ్య దైవం ఖందేవ్ ఆలయంలో ఆదివారం మాజీ జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ ప్రత్యేక పూజలు చేశారు. పుట్టి పెరిగిన గ్రామం కావడంతో జాతరలో తిరుగుతూ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. జాతరలో రంగురట్నాలు ఎక్కి ఉయ్యాల ఊగారు. ఆయన వెంట ప్యాక్స్ చైర్మన్ అడే సురేశ్, సయ్యద్‌ఖాశీం, ఫెరోజ్‌ఖాన్, తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు బహుమతులు



బహుమతులు అందజేస్తున్న సంతోష్ సింగ్

నేరడిగొండ: గణతంత్ర దినోత్సవం సందర్భంగా లఖంపూర్ ఆశ్రమ పాఠశాల, కేజీబీ వీ, జెడ్పీ హైస్కూల్, గుత్పాల మినీ గురుకులం పా ఠశాలల్లో రాజ్యాంగంపై విద్యార్థులకు ఆదివారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఇందులో ప్రతి భ కనబర్చిన విద్యార్థులకు బీజేపీ మండల అధ్యక్షుడు సాబ్లే సంతోష్ సింగ్ బహుమతులు అందజేశారు.

ప్రజల రక్షణ కోసమే పోలీసులు

• ఉట్నూర్ ఏఎస్పీ కాజల్

నేరడిగొండ: ప్రజల రక్షణ కోసమే పోలీసులు ఉన్నారని ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ అన్నారు. మండలంలోని పీచర గ్రామంలో 'పోలీసులు మీకోసం' కార్యక్రమంలో భాగంగా ఆదివారం దుప్పట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అలాగే నాగమల్యాల్, అద్దాల తిమ్మాపూర్, గోవింద్‌పూర్, లక్ష్మీపూర్ గ్రామాల యువకులకు వాలీబాల్ కిట్లు అందించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ, సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఇచ్చోడ సీఐ భీమేష్, నేరడిగొండ ఎస్సై శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.



దుప్పట్లు పంపిణీ చేసిన ఏఎస్పీ కాజల్

'అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం'

తలమడుగు: సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు పథకాల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలే లక్ష్యంగా ముందుకు పోతుందన్నారు. బీఆర్ఎస్ గత పదేళ్లలో ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. అనంతరం లబ్ధిదారులు సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, ప్రత్యేకాధికారి గజానంద్, తహసీల్దార్ రాజ్‌మోహన్ పాల్గొన్నారు.



సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న లబ్ధిదారులు

బజార్‌హత్నూర్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ గృహాలు, కొత్త రేషన్ కార్డులు వంటి సంక్షేమ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి డీసీవో మోహన్ అన్నారు. ఆదివారం ఆందుగూడలో లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. తహసీల్దార్ శంకర్, ఎంపీడీవో మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

సిరికొండ: ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డీఎల్‌పీవో ఫణీంధర్ అన్నారు. ఆదివారం రిమ్మ గ్రామంలో సంక్షేమ పథకాలను ప్రారంభించారు. రిమ్మ గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టులో ఎంపిక చేయడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ తుకారం, ఎంపీడీవో రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

'రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి'

ఎదులాపురం: రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్న బీజేపీ ప్రభుత్వం నుంచి రాజ్యాంగాన్ని, దేశాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఉందని సీపీఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి 76వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు కుంటాల రాములు, సలీం పాషా, అరుణ్, అమీనాఖాన్, తదితరులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌రూరల్: భారత రాజ్యాంగం అములులోకి వచ్చిన రోజే దేశంలోని కోట్ల మంది బీసీ, ఎస్సీ, ఎస్టీలు అగ్రకులాల పేదలు మనుషులుగా గుర్తింపబడ్డారని ధర్మ సమాజ్ జిల్లా అధ్యక్షుడు అగ్గిమల్ల గణేష్ మహరాజ్ అన్నారు. డీఎస్పీ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ చౌక్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి లక్ష్మణ్, జిల్లా నాయకులు అడెల్లు, వెంకటేశ్, సంతోష్, రాజేశ్వర్, తిరుపతి, ఓమన్న, రాజు, జగదీష్, ప్రశాంత్, నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ముడుపు ప్రభాకర్‌రెడ్డి

కైలాస్‌నగర్: మహాత్మాగాంధీ అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్ష పదవి చేపట్టి వందేళ్లు పూర్తయిన సందర్భంగా ఆదివారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో భారత రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ నిర్వహించారు. నియోజకవర్గ ఇన్‌చార్జి కంది శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో జైబాపు, జై భీం, జై సంవిధాన్ నినాదాలతో కూడిన ప్లకార్డులను ప్రదర్శించారు.

క్రీడలతో మానసిక ప్రశాంతత



కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభిస్తున్న జనార్దన్

నార్నూర్: క్రీడలతో మానసిక ప్రశాంత లభిస్తుందని మాజీ జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ అన్నారు. ఆదివారం మండలంలోని బేతాల్‌గూడలో కుమురంభీం యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ టోర్నమెంట్‌ను గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు. గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడం వలన గ్రామీణ యువకుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీయడానికి ఎంతో దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీరామ్ జాదవ్, ఫాక్స్ చైర్మన్ అడే సురేశ్ పాల్గొన్నారు.

క్రీడాభివృద్ధికి కృషి చేస్తా

బోథ్: బోథ్ నియోజకవర్గంలో క్రీడాభివృద్ధికి కృషి చేస్తానని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడె గజేందర్ అన్నారు. బోథ్ మండల కేంద్రంలోని లాల్ పిచ్ మైదానంలో కాంగ్రెస్ నాయకుడు, పీఏసీఎస్ డైరెక్టర్ చట్ల ఉమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన తాలుకా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేతగా పొచ్చెర 11 జట్టు నిలిచింది. ద్వితీయ స్థానంలో నేరడిగొండ క్రికెట్ క్లబ్ జట్టు నిలిచింది. గెలుపొందిన జట్లకు చట్ల ఉమేష్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, ఆడే వసంత్ రావ్, రాజు యాదవ్, లోలపు పోశెట్టి, తదితరులు పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఆదిలాబాద్‌రూరల్: ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్ కలెక్టర్ శ్యామలా దేవి అన్నారు. ఆదివారం మండలంలోని పిప్పల్‌ధరి గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలనలో సంక్షేమ పథకాల ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఇదిలా ఉండగా గ్రామ పంచాయతీ పరిధిలో 101 మంది రేషన్ కార్డులు, 168 ఇందిరమ్మ ఇళ్లకు, 71 మంది ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు దరఖాస్తు చేసుకున్నారు. వారికి మంజూరు పత్రాలు అందజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందించడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులను ఎంపిక చేయడంలో అధికారుల పాత్ర కీలకమైందన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి పద్మభూషన్ రాజు, ఎంపీడీవో నాగేశ్వర్ రెడ్డి, తహసీల్దార్ బుక్యా గోవింద్, తదితరులు పాల్గొన్నారు.

మావల మండలంలో..

మావల మండలంలోని వాఘాపూర్ గ్రామంలో ప్రజా పాలనలో మరో ముందు అడుగు 4 సంక్షేమ పథకాల ప్రారంభోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని వివిధ పథకాలకు ఎంపికైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు



మంజూరు పత్రం అందజేస్తున్న అడిషనల్ కలెక్టర్

క్రీడలతో స్నేహభావం

ఆదిలాబాద్‌టౌన్(జైనథ్): క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. జైనథ్ మండలంలోని మాకోడా గ్రామంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వివేకానంద యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ ఫైనల్ మ్యాచ్‌కు ఆదివారం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించేందుకు బీఆర్ఎస్ అండగా ఉంటుందన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు కార్యక్రమంలో నాయకులు ఇజ్జగిరి నారాయణ, వెంకన్న, రామ్‌రెడ్డి, ఊషన్న, గోవర్ధన్, లింగారెడ్డి పాల్గొన్నారు.

నిధులు విడుదల చేయాలి

చనాక-కొరాట బ్యారేజ్ పట్ల కాంగ్రెస్ నిర్లక్ష్యం చేస్తుందని మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. ఆదివారం జైనథ్ మండలంలోని చనాక-కొరాట బ్యారేజ్‌తో పాటు జైనథ్ మండల కేంద్రంలో పర్యటించారు. పంట క్షేత్రాలను సందర్శించి రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. యాసం నర్సింగ్ రావు, ఇజ్జగిరి నారాయణ, మహేశ్, బట్టు సతీష్, కొండా గణేష్, తిరుపతి, వసంత్, అశోక్, దయానంద్ పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న జోగు రామన్న

ఎవరికీ అన్యాయం జరగదు

• ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

ఉట్నూర్‌రూరల్: ప్రభుత్వ పథకాల అమలులో ఎవరికీ అన్యాయం జరగదని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నారు. ఆదివారం మండలంలోని సుద్దగూడ గ్రామంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు ఆత్మీయ భరోసా పథకాలను ప్రారంభించారు. ఎంపికై న లబ్ధిదారులకు మంజూరు పత్రాలు ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తాతో కలిసి అందచేశారు. మత్తడిగూడ గ్రామ పంచాయతీలో 319 ఇందిరమ్మ ఇండ్లు, 49 ఆత్మీయ భరోసా, 311 రైతుభరోసా, 60 కొత్త రేషన్ కార్డులు, 17 మంది మార్పులు, చేర్పులు రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రత్యేరకాధికారి సుధాకర్, తహసీల్దార్ ప్రవీణ్, ఎంపీడీవో రాంప్రసాద్, ఎంపీవో సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: ప్రభుత్వం అమలు చేసిన నాలుగు సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందిస్తామని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ఆదివారం మండలంలోని గట్టెపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఐటీడీఏ పీవో కుష్బుగుప్తాతో కలిసి హాజరయ్యారు. గ్రామంలో 158 మందికి ఇందిరమ్మ ఇళ్లు, 173 మందికి రైతుభరోసా, 54 మందికి కొత్త రేషన్ కార్డులు, 39 మందికి ఆత్మీయ భరోసా పథకాలు మంజూరు చేశామన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో రాథోడ్ రవీందర్, తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, ఎంపీడీవో భాస్కర్, ముఖడే ఉత్తం, ఎంపీవో జీవన్‌రెడ్డి, ఈజీఎస్ ఏపీవో శ్రీనివాస్ పాల్గొన్నారు.



మంజూరు పత్రం అందిస్తున్న ఎమ్మెల్యే

అర్హులకు ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలి

ఇచ్చోడ: అర్హులైన ప్రతిఒక్కరికీ పథకాలు వర్తింపజేయాలని ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేశ్, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌లు అన్నారు. ఆదివారం మండలంలోని నవేగాంలో ఏర్పాటు చేసిన లబ్ధిదారుల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం అందజేస్తున్న నాలుగు పథకాలను నియోజకవర్గ వ్యాప్తంగా అర్హులైన ప్రతిఒక్కరికీ అందజేయాలని కోరారు. ఈ సందర్భంగా 82 మందికి రేషన్ కార్డులు, 33 మందికి ఆత్మీయ భరోసా, 133 మందికి ఇందిరమ్మ ఇండ్ల పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ట్రెయినీ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియా, ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్, జెడ్పీ సీఈవో జితేందర్ రెడ్డి, ఎంపీడీవో లక్ష్మణ్, ఎంపీవో సత్యానంద్ పాల్గొన్నారు.

నేరడిగొండ: అర్హులందరికీ పథకాలు అందాలని బోథ్ ఎమ్మె ల్యే అనిల్ జాదవ్ అన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల ప్రారంభోత్సవంలో భాగంగా ఆదివారం మండలంలోని వాంకిడి గ్రామంలో ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై పథకాలను ఆవి ష్కరించారు. అనంతరం లబ్ధిదారులకు ప్రొసిడింగ్‌లు అందజేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ శివారెడ్డి, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, జహీర్, నానక్ సింగ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

బోథ్: ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు వాగ్దానాలకే పరిమితం కాకూడదని, ప్రతీ లబ్ధిదారుడికి చేరాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. ఆదివారం బోథ్ మండలంలోని కుచులాపూర్‌లో లబ్ధిదారులకు పథకాలకు సంబంధించిన ప్రొసీడింగ్‌లను అందజేశారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మధ్య రగడ..

కుచులాపూర్ గ్రామంలో లబ్ధిదారులకు పథకాల ప్రొసీడింగ్ అందించేందుకు నిర్వహించ తలపెట్టిన సభ మధ్యాహ్నం 1.30లకు ప్రారంభం కావాల్సి ఉంది. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆలస్యంగా రావడంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య వాగ్వాదం నెలకొంది. సీఐ వెంకటేశ్వర రావు, ఎస్సై ప్రవీణ్ కుమార్ కలుగజేసుకుని ఇరువర్గాలను శాంతింపజేశారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో గణతంత్ర దినోత్సవం



జెండా ఆవిష్కరిస్తున్న జడ్జి ప్రభాకరరావు

కైలాస్‌నగర్: భారత 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. జిల్లాస్థాయి అధికారులు తమ కార్యాలయాల్లో అంబేడ్కర్, మహాత్మాగాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఉద్యోగులు, సిబ్బందితో కలిసి గౌరవ వందనం చేశారు. జిల్లా కోర్టు ప్రాంగణంలో జరిగిన వేడుకల్లో జిల్లా జడ్జి కె.ప్రభాకర రావు, కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ రాజర్షి షా, అడిషనల్ కలెక్టర్ శ్యామలాదేవి జాతీయ జెండా ఎగురవేశారు. ఎస్పీ క్యాంపు కార్యాలయాల్లో జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, అటవీశాఖ కార్యాలయంలో డీఎఫ్‌వో ప్రశాంత్ బాజీరావు పాటిల్, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సీవీఎన్ రాజు మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్, జిల్లా పంచాయతీ కార్యాలయంలో డీపీవో శ్రీలత, విద్యా శాఖ కార్యాలయంలో డీఈవో ప్రణీత జాతీయ పతకాన్ని ఎగురవేశారు.

'భూములు లాక్కుంటే ఊరుకోం'

బేల: వ్యవసాయ భూములకు పరిహారం ఇవ్వకుండా అన్యాయంగా లాక్కుంటే ఊరుకోమని సిర్సన్న, డోప్టాల గ్రామాల రైతులు హెచ్చరించారు. ఆదివారం తహసీల్దార్ రఘునాథ్‌రావుకు వినతిపత్రం అందజేశారు. 30 ఏళ్ల క్రితం అంతరాష్ట్ర రహదారి నిర్మాణ సమయంలో ఇచ్చిన 33 ఫీట్ల అంతరాష్ట్ర రహదారికి పరిహారం అందిందని, ఇప్పుడు తమకు చెప్పకుండా మరో 67 ఫీట్ల వ్యవసాయ భూముల్లో జాతీయ రహదారి నిర్మాణం చేస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో రైతులు దీపక్‌గౌడ్, వైద్య కిషన్, ఉరాడే రవీందర్, నానాజీ, ఉత్తం, అక్షయ్, గోరే సంజయ్, బండి అశోక్, పండరి, శివ పాల్గొన్నారు.